# ఓ స్త్రీ 'ఆత్మ'కథ



పి. ఎస్. నారాయణ

# ఓ స్త్రీ 'ఆత్మ'కథ

పి. ఎస్. నారాయణ

---

## నవల

O Stri Aatma kadha (Novel)

**ఓ స్త్రీ 'ఆత్మ'కథ (నవల)**

**పి.ఎస్.నారాయణ**


| | |
|---|---|
| హక్కులు: | రచయితవి |
| ప్రథమ ముద్రణ: | డిశెంబరు, 2011 |
| పుస్తకాలంకరణ: | **జాగృతి గ్రాఫిక్స్**<br>3-4-228/4/1, జాగృతి భవనం,<br>కాచిగూడా, హైదరాబాద్-27,<br>ఫోన్:27562625 |
| ముఖచిత్రం: | **బాలి** |
| ముద్రణ: | **ఆకృతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్,**<br>1-1-191, చిక్కడపల్లి, హైదరాబాద్,<br>ఫోన్: 27664525 |
| ప్రతులకు: | **పి.ఎస్.నారాయణ,**<br>8-3-168/20/బి/7, సిద్ధార్థనగర్ (నార్త్),<br>హైదరాబాద్- 500 038.<br>ఫోన్: 23713835, 99483 19407<br>**సాహిత్యనికేతన్,**<br>3-4-852, బర్కత్‌పురా, హైదరాబాద్- 27.<br>**విశాలాంధ్ర బుక్ హౌస్,**<br>బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్.<br>**నవోదయా బుక్ హౌస్,**<br>కాచిగూడ, హైదరాబాద్-500 027 |
| వెల: | రు. 150/- |

డా॥ వడ్డి విజయసారథి,

సంపాదకులు, జాగృతి.

# తేజోభాస్కరుని చూపించడానికి దివిటీ అవసరమా?

తెలుగునవలకు, తెలుగు పత్రికలకు, కథాబలంఉన్న తెలుగుసినిమాలకు స్వర్ణ యుగంగా పేర్కొనదగిన కాలం 1960-1990ల మధ్య ఒక ఇరవైఏళ్ళో,పాతికేళ్లో ఉండినది. తెలుగునాట గ్రామసీమలకు పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు వ్యాపించి మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి, పేద తరగతుల వారిలోనూ కొందరూ విద్యావంతులవుతున్న సమయ మది. ప్రభుత్వయంత్రాంగం విస్తరించుతూ ఉద్యోగావకాశాలు విస్తరించుతూ ఉండటమేగాక, ఆ ఉద్యోగాల్లో ఉన్న వాళ్ళకు తీరికలేని పని ఒత్తిడి ఇంకా దాపురించని కాలమది. కొందరు తీరిక ఎక్కువగా ఉంటే 'పనివేళ'ల్లోనే, ఆఫీసుల్లో కూర్చునే పత్రికలు, నవలలు చదివేవారు. జీతం పుచ్చుకొంటున్నందుకు పనివేళల్ని దుర్వినియోగంచేయరాదని తెలిసిన బుద్ధి మంతులు కూడా సాయంత్రంవేళ ఇంటిదగ్గర రోజుకో నవలచదివినా, చదవకపోయినా, వారానికి ఒక నవల తేలికగా చదివేవారు. ఒక శనివారం సాయంత్రమో, ఆదివారం మధ్యాహ్నమో- పదిమంది కలసి చర్చించుకొనే సమయంలో తాము చదివిన నవలలమీద, కథలమీద, కవితలమీద, తాము చూసిన సినిమాలమీద తమ అభిప్రాయాలను కలబోసుకునే వారు.

ఆ కాలంనాటి మరొక లక్షణమేమిటంటే తెలుగు సాహిత్యరంగంలో రచయిత్రులు విజృంభించటం. కోడూరి కౌసల్యాదేవి, యుద్దనపూడి సులోచనా రాణి, మాదిరెడ్డి సులోచన, రంగనాయకమ్మ, పవని నిర్మలప్రభావతి, మాలతీ చందూర్, తెన్నేటి హేమలత, బీనాదేవి - మొదలైన వార్ల రచనలు చాలా డిమాండ్‌లో ఉండేవి. చాలా పత్రికలు వీరి నవలలను సీరియళ్లుగా ప్రచురించడానికి, పాఠకుల ప్రశ్నలకు వారితో జవాబులిప్పించడానికి చాలా ఉత్సాహపడేవి. వీరి నవలలను సినిమా తీయటంలోనూ కొందరు పోటీపడేవారు. ఆ సినిమాలను పట్టణాలలోనూ, గ్రామాలలోనూ ప్రజలు విరివిగా, ఎగబడిచూసి ఆదరించేవారు.

ఏముంటుంది వీరికథల్లో? అని కొందరు మేధావులు మూతి విరిచేవారు. ఎందు కంటే, వాటిల్లో సిద్ధాంతాల రాద్ధాంతాలు పెద్దగా ఉండేవి కావు, జీవితానికి ప్రతిబింబంగా ఉండేవి. (కాలక్రమంలో రంగనాయకమ్మ, బీనాదేవి (?) గార్ల కథల్లో, నవలల్లో సిద్ధాంతాల బరువుపెరిగింది) తమజీవితం ఎలాపండాలని-క్రొత్తగా చదవనారంభించిన కుటుంబాలలోని యువతరం కోరుకొంటున్నారో, ఆ కాంక్షలకు, ఆకాంక్షలకు దారిచూపేవిగా ఉండేవి. విలువలు అనేమాట ఇంకా అప్పటికి చర్చాంశంకాలేదు.

'సెంటిమెంటు' కాసులు కురిపిస్తుందనే ఫార్ములా అప్పటికి నవలా రచన చేసేవారికి, సినిమా తీసేవారికి బాగా తెలిసిన ఒక రహస్యం.

ఇదంతా ఇంగ్లీషు మీడియం చదువులు ఎంసెట్ భయమూ విస్తృతం కాకముందు, మనదేశంలో ప్రయివేటైజేషన్ రాకముందు, ఇంటింటా టీవి, ప్రతి జేబులో, హేండ్ బేగ్‌లో సెల్‌ఫోనూ రాకముందు, కాలేజికి వెళ్లాలంటే మోటార్ బైక్ ఉండి తీరాలని పిల్లలు పట్టు బట్టటం నేర్వకముందు, పని ఉన్నా, లేకపోయినా రైల్వేవారికి, ఎయిరిండియావారికి, ఆర్‌టిసి వారికి, వారిస్థానంలో వచ్చిన వస్తున్న ప్రయివేటు సంస్థలకు మహారాజపోషకులుగా మన యువకులు వారానికి ఒకసారైనా అటూఇటూ ప్రయాణించడానికి అలవాటు పడకముందు నాటి సంగతి. ఈ ఇరవై ఏళ్ళలో చోటుచేసుకున్న ఈమార్పులు ప్రజల జీవనశైలిలో ఎన్నో మార్పులు తెచ్చాయి. వాటి ప్రభావం తెలుగుభాషా ఉపయోగంమీద చాలా ప్రసరించింది. తెలుగువాడకం తగ్గుతున్నది. తెలుగు కుటుంబాలు సినిమాహాలుకు పోయి, డబ్బులిచ్చి సినిమా చూడటం తగ్గింది. అందుకని స్కూల్ (ఇప్పుడు బడి అంటే చాలమందికి అర్థంకాదు) ఎగ్గొట్టి సినిమాచూసేవాళ్ళే థియేటర్లలో ఉంటున్నారు. సినిమాలు వారి కోసమే తీస్తున్నారు. ఆ సినిమాలలో – ఏభాష సినిమాలో ఆ భాషమాట్లాడే హీరోయిన్‌లు ఉండరు. తమ భాష మాట్లాడే ప్రేక్షకులముందు వలువలు విప్పి చూపించాలంటే ఎంతైనా, కొంత జంకుఉంటుంది కదా. 'వేరే భాషవాళ్ళ ముందు, ఎంత విప్పి చూపినా, ఫలానవారి అమ్మాయివని వారెవరూ నిన్ను గుర్తుపట్టరు' అని చెప్పి దర్శకులు విప్పి చూపటమే హీరోయిన్‌ల ఏకైక కర్తవ్యంగా బోధిస్తూ పరభాషీయులను తీసుకువచ్చి, మరొకరితో డబ్బింగ్ చెప్పించి, ఒక్కసారిగా ఒకే ఊళ్లో నాలుగు నుండి నలభై థియేటర్లలో రిలీజు చేసి, తమ 'సినిమా' అనబడే గందరగోళాన్ని సొమ్ము చేసుకొంటున్నారు. ఈ సినిమాలకు కథ ఉండదు. సినిమాలో నటించే వారికి అది తెలియనక్కరలేదు. నిర్మాతకు, పాటలరచయితకు, మాటలరచయితకు, దర్శకునికి సైతం కథ స్పష్టంగా తెలియని సినిమాలు ఈనాడు ప్రదర్శనకు సిద్ధమై, ప్రేక్షకులను ఆకట్టుకోలేక, కటువైన ఆ వాస్తవాన్ని బయటకు చెప్పుకోలేక కలెక్షన్లగురించి అబద్ధాలు ప్రచారం చేసుకొంటూ, ఆత్మవంచన చేసుకోవడం – తెలుగు సినిమాకు క్రొత్తగా వచ్చిన అలవాటు.

సరే, ఇంతకూ ఈ అప్రస్తుత ప్రసంగం ఎందుకూ, అంటే – రచయిత్రులు తెలుగు పత్రికారంగాన్ని రాజ్యమేలుతున్నవేళ – తనకంటూ ఒక స్థానాన్ని సాధించుకోగలిగిన ఒక సామాన్య రచయిత పి.ఎస్.నారాయణ గారు. 'సామాన్య' అని ఎందుకంటున్నానంటే, తన రచనల్లో సామాన్య పాఠకులు గ్రహించలేని గొప్పగొప్ప సిద్ధాంతాలు, సందేశాలూ ఉన్నవని పోజుపెట్టటం ఆయనకు తెలియదు గనుక. (అది తెలిస్తే నావంటి వానిని పీఠిక వ్రాయుమని పొరబాటున అయినా కోరుతారా?)

గత నాలుగు దశాబ్దాలుగా పి.ఎస్.నారాయణ పేరుతో కథలు పత్రికల్లో చూస్తున్నా – ఈయన ఎవరో కథవ్రాసే టెక్నిక్ తెలిసిన మనిషే – అనే అభిప్రాయం మించి నాకింకేమీ

తెలియదు–నాల్గయిదు సంవత్సరాల క్రితంవరకు. సుమారుగా ఐదేళ్ళ క్రిందట కప్పగంతుల మల్లికార్జునరావుగారి ఇంటికిపోతూ, జె.ఎల్.నారాయణ కోరికమేరకు స్కూటర్‌ని పి.ఎస్. నారాయణగారి ఇంటికి మళ్ళించాను. అది తొలి పరిచయం. వారు మన్నవ గిరిధరరావుగారి వద్ద చదివి, వారి ప్రోత్సాహాన్నందుకొని రచయిత అయినారన్నది – మా ఇద్దరినీ సన్నిహితులను చేసిన అంశం. ఆ తరువాత సంపుటాలుగా వెలువడిన వారి కథల్ని చదివాను. రెండుమూడు నవలలు చదివాను. 'ఆమని పిలిచింది' నవల ఈ సంవత్సరమే జాగృతిలో ధారావాహికంగా ప్రచురితమై పాఠకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇదంతా బాగానే జరిగిపోతున్న సమయంలో – ఈ నవల నా చేతికిచ్చి పీఠిక వ్రాయవలసిందిగా కోరారు.

అంగీకరించి, తీసుకున్నాక కొన్నాళ్లకు తెలిసివచ్చింది. పత్రికా సంపాదకుడు చేయకూడని పని, చేయడానికి ఒప్పుకోకూడని పని ఒకటి ఉంటుందని. అదే పీఠిక వ్రాయటం. ప్రచురణార్థం వచ్చే రచనలను సంపాదకులు ఎన్నింటిని చదువుతారు? ఎంత పరిశీలనగా చదువుతారు? ఎన్నింటిని చదవకుండానే ప్రక్కకు త్రోసేస్తారు? ఎన్నింటిలో మార్పులు చేస్తారు? ఎంత కాలానికి ప్రచురిస్తారు? ఏ లెక్కన పారితోషికం ఎన్నాళ్ళకు పంపిస్తారు? – ఇవన్నీ సంపాదకుల విజ్ఞతా, విచక్షణలమీద ఆధారపడి నడుస్తునవే. 'సంపాదకులదే తుదినిర్ణయము, ఉత్తర ప్రత్యుత్తరములకు అవకాశంలేదు' అని ప్రకటించి, నిరంకుశాధికారాన్ని చలాయించే స్థితిలో ఉన్న వ్యక్తిని – ఈ పనికి ఒప్పుకొని డిఫెన్సులో పడిపోయాను.

ఈ నవలకు పీఠిక వ్రాసి ఒక నెలలోపల ఇవ్వగలననే నమ్మకంతో, చేతుల్లోకి తీసు కున్నాను. రెండు రాత్రుల్లోనే చదవటం పూర్తయ్యింది. పీఠిక వ్రాయడమే తరువాయి. వ్రాయా లంటే, కనీసం రెండుమూడు గంటలైనా, కదలకుండా కూర్చోవాలి. అది మాత్రమేకాదు, మరోసారి పరిశీలనగా క్రిటికల్‌గా చూడాలి. నేను చదివి, పరిశీలనగా చూసి, ఇది వ్రాశా ననిపించుకోవాలి. అంటే మరో అయిదారు గంటలు కావాలి. రకరకాల పనుల ఒత్తిడుల మధ్య, ఇంత సమయం కేటాయించటం కాలేదు. దీపావళి ప్రత్యేక సంచిక సిద్ధపరిచే పనులన్నీ ముగిసిన తర్వాతగాని, వారు మళ్లీ నాకు గుర్తు చేయలేదు. ఇంత పెద్దమనిషిని ఎంతగా అగౌరవ పరుస్తున్నానో అనుభవపూర్వకంగా తెలిసివస్తున్నది.

రచయితగా పి.ఎస్.నారాయణగారికి మూడు ముఖ్యమైన లక్షణాలున్నాయి. మొదటిది ఆయన స్త్రీ పక్షపాతి. పరకాయ ప్రవేశంలాగా ఆ పాత్రలలోకి ప్రవేశించి, అన్నీ స్వయంగా అనుభవించి చెపుతున్నంత నమ్మకంగా వారు కథనం సాగించగల్గటంలోని కిటుకు ఇదే. కాబట్టే ఇంతకుముందే చెప్పినట్లుగా – రచయిత్రులు రాజ్యమేలుతున్న వేళ కూడా, తాను రచయితగా నిలద్రొక్కుకోగలిగారు. రెండవది–ధర్మపక్షపాతి, అంటే సమాజానికి అహిత కరమైన రచనలు ఆయన చేయరు. వివాహేతర సంబంధాలను నిరసించటము, మాదక ద్రవ్యాల బారినుండి పిల్లలను రక్షించుకోవాలనుకోవటమూ, సంపద పెంచుకోగోరినా, అక్రమ సంపాదనలకు ఆరాటపడకూడదని హెచ్చరించటమూ ఈ విషయాన్ని సూచిస్తాయి. మూడవది

– మానసిక విశ్లేషణ ప్రధానాంశంగా కథాకథనం సాగిస్తారు. ఈ శక్తి పుష్కలంగా ఉన్న కారణంగానే వీరి కథల్లో, నవలల్లో సంభాషణలు రక్తి కడతాయి. పాత్రలు సజీవ రూపాలుగా దర్శనమిస్తాయి. ఎక్కడా అసంబద్ధమైన వర్ణనలుగాని, మలుపులుగాని, ఆకాశ విహారాలుగానీ ఉండవు. (ఆ కాలపు రచయిత్రులు చేసిన తప్పులు ఈయన చేయకపోవటమే, ఇప్పటికి జనాదరణ ఉన్న రచయితగా నారాయణగారిని నిలిపి ఉంచింది.) రామాయణాన్ని కట్టె, కొట్టె, తెచ్చె అని సూక్ష్మీకరించి చెప్పినట్లుగా –నారాయణగారి **ఓ స్త్రీ 'ఆత్మ'కథ** గురించి నా అభిప్రాయం ఇది. ఈ నవల–ఎప్పుడో ఎనిమిది సంవత్సరాలక్రితంవ్రాసింది–అందునా అప్పటికి ముప్పై–ముప్పైఐదు సంవత్సరాలకు ముందునాటి విషయాలు– హైదరాబాదులో ఇరవైవేల రూపాయలకే నాలుగు వందల గజాల ఇంటి స్థలం దొరికినట్లుగా చదివినప్పుడు ఆశ్చర్యంకలుగుతుంది. ఈ విషయాన్ని స్పష్టంగా–అడుగడుగునా గుర్తుచేసుకోవలసి ఉంటుంది. కథాకాలంనాటికి సెల్‌ఫోన్లు లేవనే విషయాన్ని కూడా ప్రత్యేకంగా గుర్తుపెట్టుకోవలసిఉంటుంది. ఈ నలభై సంవత్సరాలలో మన జనజీవితంలో వచ్చిన మార్పులను (మొదటి పుటలోనే సినిమా హాలు ఎయిర్ కండిషన్డ్ కాదని తెలుస్తుంది. ఇప్పుడే కన్ను తెరిచి ప్రపంచాన్ని చూసేవారికి అది అశ్చర్యం కలిగించవచ్చు) పట్టించుకోకుండా, ఈ నవల వాస్తవాలకు దూరంగా ఉందని కొందరు పాఠకులు తప్పుగా ఊహించుకొనే ప్రమాదముంది.

ఈ నవలలోని కథాంశము, అందులో చోటుచేసుకున్న ఘటనలు, అవి చౌరబడిన తీరు, మలుపుతిరిగిన తీరు, పరిష్కృతమైన తీరు – లేదా నవలలోని పాత్రలు సమాధానపడిన తీరు – ఎంత అద్భుతంగా ఉన్నవంటే – పైన పేర్కొనిన మూడు లక్షణాలు – స్త్రీ పక్షపాతి, ధర్మపక్షపాతి, మానసిక విశ్లేషణలో నిపుణులు – అయిన వ్యక్తి మాత్రమే ఇలా వ్రాయగలడు.

ఇతివృత్తము – పాత్రలు –కథాంశము –మొదలైన వివరాలు విపులంగా చర్చించి, మీకు పరిచయం చేయాలనుకుంటే, నా ఫెయిల్యూర్ బైటపడిపోతుంది. కళాప్రపూర్ణ బోయి భీమన్నగారు వందపద్యాలున్న తన కావ్యానికి – తనకుతానే వందపుటలున్న పీఠిక వ్రాసేవారు. లేకుంటే పాఠకులు అర్థం చేసుకోలేరని ఆయన ఆవేదన. ఇదైతే నవలేగాని, కావ్యం కాదుగదా! ఏది ఏమైనా, వివరించు కొంటూపోతే, మళ్ళీ నవలకు మించిన చేటభారతం అవుతుందన్న భయాన్ని సిగ్గులేకుండా ఒప్పుకొంటూ, అంత ఎత్తున ఆలోచనలు కలిగించే విషయాలు ఈ నవలలో ఇమిడి ఉన్నవని, చదివిన వారి కాలము, ధనము సద్వినియోగ మయ్యాయన్న సంతృప్తి తప్పక లభిస్తుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటాను.

నారాయణగారు వయస్సులో చిన్నవాడినైన నాపై అభిమానంతో పెట్టిన పరీక్ష ఇది. వారి అభిమానానికి ధన్యవాదాలు. తేజోభాస్కరుని దివిటీతో చూపించి పరిచయం చేసేందుకు పూనుకున్న నా దుస్సాహసాన్ని పాఠకులు మన్నింతురు గాక!

**– వ. విజయసారథి**

6-11-2011

# నామాట...

H.L.MENCKEN వ్రాసిన Marriage is not a word but a sentence- అన్న వాక్యాన్ని చూడటం తటస్థించింది. వివాహమనేది ఒక మాట కాదు, జీవితమంత వాక్యం అన్న భావనతో, ఓ స్త్రీ వివాహమయిన దగ్గరనుంచి చనిపోయేంతవరకూ పొందిన అనుభూతులనే నవలగా మలచటం జరిగింది.

2004 సంవత్సరంలో ఈ నవల ఆంధ్రభూమి దినపత్రికలో ధారావాహికంగా ప్రచురింపబడింది. తరువాత దాన్ని ఇప్పుడు పుస్తకరూపంలో తెద్దామని అనుకున్నప్పుడు ముందుమాట వ్రాయటానికి జాగృతి సంపాదకులు, డా॥ వడ్డి విజయసారథిగారు తగినవారు అని అనిపించి, వారిని కోరటం జరిగింది. వారు ఎంత పని ఒత్తిడివున్నా, వ్రాయటానికి వెంటనే అంగీకరించారు. అది వారికి నామీదవున్న అభిమానానికి నిదర్శనం. వారికి కృతజ్ఞతలు చెప్పుకోవటం నా బాధ్యతగా భావిస్తున్నాను.

ఈ నవల వ్రాస్తున్నప్పుడు ప్రముఖ రచయితలు శ్రీ మల్లాది వెంకట కృష్ణమూర్తిగారు, డా॥ కాకాని చక్రపాణిగారు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. మాదకద్రవ్యాల వివరాలు ఎలా సేకరించాలా అని అనుకుంటూ, ఓసారి మాటల సందర్భంలో అంటే, నాగార్జున యూనివర్శిటీలో ప్రొఫెసర్గా పనిచేస్తున్న డా॥ జి.వి.ఎస్.ఆర్ ఆంజనేయులుగారు శ్రమతీసుకొని వివరాలను వివిధ పుస్తకాలనుంది సేకరించి పంపించారు. అలాగే మాదకద్రవ్యాలకు బానిస అయిన వ్యక్తిని, ఆ అలవాటునుండి తప్పించటానికిగాను, డీ–ఎడిక్షన్ విషయంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎమ్. గౌరీదేవిగారు విలువైన సమాచారాన్ని అందించారు. వారందరికీ నా కృతజ్ఞతలు.

ఈ నవలను ధారావాహికంగా ప్రచురించిన ఆంధ్రభూమి దినపత్రిక సంపాదకులకు, చక్కని ముఖచిత్రం గీసిన ప్రముఖ చిత్రకారుడు 'బాలి'కి కృతజ్ఞతలు. ఈ పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దిన జాగృతిగ్రాఫిక్స్వారికి, ముద్రించిన ఆకృతి ఆఫ్సెట్ ప్రింటర్స్ వారికి నా కృతజ్ఞతలు.

30.11.2011 – పి.ఎస్.నారాయణ.

హైదరాబాద్

# ఓ స్త్రీ 'ఆత్మ'కథ

## ఉపోద్ఘాతం

(Marriage is not a word but a sentence- H.L.MENCKEN)

**గా**లిలో తేలిపోతున్నాను. ఈ జీవనయానంలో కోరికలను తీర్చుకొని, ఆనందాల్ని- దుఃఖాల్ని ఆత్మీయతలను- ఆవేదనలను ఛేదించుకొని నేను వెళ్ళిపోతున్నాను. ఆకాశంలో ఓ విహంగంలా మబ్బుల నడుమ తేలిపోతున్నాను.

సర్వం మరచి వెళ్ళిపోతున్న నాకు ఓ యింటిముందు జనం గుంపుగా గుమికూడి వుండటం... అదీ స్మశాన నిశ్శబ్దంలా వుండటం... అప్పుడప్పుడూ ఓ తీతువుపిట్ట అరుపులా చిన్న ఏడుపు వినపడటం- నా కాళ్ళకు బంధాలు వేసి లాగినట్లయింది. నాకూ తోడు దొరుకుతున్నదనే ఆశ నన్ను ఉత్సాహపరిచింది. ఆగి పైనుంచే తొంగి చూచాను. ఆ యింటి బయట వరండాలో ఓ స్త్రీ శవం... దానికి చుట్టూ దడిలా విషణ్ణవదనాలతో కొద్దిమంది మనుష్యులు...

ఆ శవం తాలూకు ఆత్మ అక్కడే చూరు పట్టుకు వ్రేలాడుతున్నది. దాని దగ్గరకు వెళ్ళాను-ఆత్మీయంగా నవ్వుతూ అన్నాను. "మిత్రురాలా! వెళ్దాం పద... బ్రతికివున్నవాళ్ళకే కాదు, మనిషి చనిపోయినతర్వాత ఆ ఆత్మకుకూడా మరోతోడు ఎంతోఆనందాన్ని కలిగిస్తుంది. కొత్త ప్రదేశానికివెళుతున్నాం మనం... కలిసివెళ్దాం! ఇంకెందుకు ఆ చూరు నీకు!"

అది నిరాసక్తంగా నావంక చూచింది. "నేను ఈ భూమ్మీద పుట్టటం వలన ఎంత మేలు జరిగిందో చూడు... నా సంతానం ఆరుగురు!" అన్నది అత్యుత్సాహంగా.

"వాళ్ళవలన నీకేఁవిటి లాభం?"

వ్రేలాడుతున్నదల్లా గర్వంగా చూరు పైకెక్కి కూర్చున్నది. "యిద్దరు అమెరికాలో వున్నారు. ఒకడు ఆస్ట్రేలియాలో వున్నాడు. ఒకడు కెనడాలో వున్నాడు. ఒకడు మన రాజధాని ఢిల్లీలో పెద్ద ఉద్యోగంలో ఉన్నాడు... మా అమ్మాయి భర్త గొప్ప కంట్రాక్టరు... అందరి దగ్గరా డబ్బే డబ్బు!" ఛాతి విరుచుకుంటూ అన్నది.

"అలాగా... బాగున్నది... మరి నీ మరణానికి కారణం?"

"చాలామందికి వస్తున్న రోగమే... క్యాన్సరు... ఆరు నెల్లయింది వచ్చి!"

"నీపిల్లలంతా ఎక్కడెక్కడో వున్నారంటివిగదా...నీకెవరు సేవచేశారు ఈ ఆరునెలలు?"

పకపకా నవ్వింది ఆ ఆత్మ. "నా పిల్లలు అంత పనిలేకుండా ఖాళీగా కూర్చున్నారనా నీ ఉద్దేశ్యం... డాలర్లకు డాలర్లు కురిపించారు... ప్రతి మనిషీ చావడం ఖాయమే గనుక- చచ్చిందాకా ఎంత సుఖంగా బ్రతకగలుగుతావో అంత సుఖంగా బ్రతకమని యీ-మెయిల్సూ, ఫోను కాల్సూ... రోజూ! అంతకంటే ఆనందమేమున్నది!"

నాకు నవ్వాగలేదు. "వాళ్ళు పంపిన డబ్బుతో సుఖాన్ని కొనుక్కున్నావన్నమాట!"

"కొనుక్కోవడమేమిటి... ఆ డబ్బు చూచి ఎంతమంది ఈగల్లాగా మూగి నన్ను కాలు క్రింద పెట్టనీయకుండా ప్రేమగా చూచుకున్నారు!"

"అది నీకు సుఖాన్ని, తృప్తినీ ఇచ్చిందా?"

"ప్రేమతో పిల్లలు పంపిన డబ్బు సుఖాన్నీ తృప్తినీ యివ్వక- మరింకేమిస్తాయట!" చాలా క్రుద్ధుగా నా వంక చూచింది- ఆమె పిల్లల గురించి నేనేదో మాట తూలినట్లుగా!

ఓ నిట్టూర్పు విడిచాను జాలితో- "లోకం తిట్టిపోస్తుందని పంపారు ఆ డబ్బయినా... నిజంగా నీ మీద ప్రేమే వుంటే నిన్ను వాళ్ళ దగ్గరకు తీసుకు వెళ్ళేవాళ్ళు... ఉద్యోగాలకు శెలవుపెట్టి నీకు సేవచేసే వాళ్ళు... నువ్వు వాళ్ళకు వాళ్ళు పసిపిల్లలుగా వున్నప్పుడు ఎలా చేశావో అలాగా నీకూ సేవచేసి వాళ్ళ రుణం తీర్చుకొని వుండేవాళ్ళు... అంతదాకా ఎందుకు నీ ఒక కొడుకు, ఒక్కగానొక్క కూతురూ ఇండియాలోనే వున్నారు గదా... వాళ్ళయినా నిన్ను కనిపెట్టి వున్నారా?"

"వాడికి ఒక్కక్షణం తీరిక వుండదు. పెళ్ళాం బిడ్డలతోటే సావకాశంగా గంటసేపు గడపలేడు... అంత కష్టజీవి... ఇంత దూరం నా దగ్గరకు ఎలా రాగలుగుతాడు... ఇక కూతురంటావా- అదీ డబ్బు పంపింది!" అన్నది ముఖం ముడుచుకుంటూ. "అటుచూడు... నేను పోయానని పరుగెత్తుకుంటూ వచ్చి కళ్ళు ఉబ్బేలా ఎలా ఏడుస్తున్నదో- నా శరీరం పక్కన కూర్చొని- పాపం పిచ్చిది!"

ఆమెకు నా మాటలు బాగా కోపం కలిగించినట్లు అర్థమయింది. "మీ ఆయన ఎక్కడ?... కనబడటం లేదు... ఆయనైనా కాస్త తీరిగ్గా ఈ దేశంలోనే వున్నాడా?" అన్నాను ఎగతాళిగా.

"ఆయనకు పిల్లల సంపాదన అనుభవించే గీత లేదు... దురదృష్టవంతుడు... పదేళ్ళ క్రితమే చచ్చిపోయాడు!" అన్నది విసుగ్గా.

'అదృష్టవంతుడు' అనుకున్నాను నేను. "పదపద...చాల్లే నీసంబడం...నీకు డబ్బే సేవ చేసిందిగానీ నువ్వు నవమాసాలు మోసి కనిపెంచిన నీ పిల్లలుకాదు... వాళ్ళఆత్మీయత కాదు ...వాళ్ళ అనుబంధంకాదు... సిగ్గులేకుండా ఇంకా ఎందుకు ఇక్కడ-నడు!" కోపంగా అన్నాను.

"నువ్వు నా అదృష్టానికి ఈర్ష్యపడుతున్నావు కదూ! నువ్వు ఎలా అనుకున్నా నా పిల్లలకు నా మీద ప్రేమ ఎక్కువే... ఆ పూలు చూడు... వాళ్ళకు రావడానికి వీలు లేక విమానంలో ఎంత విలువైన పూలు పంపారో నా శరీరం మీద పెట్టమని... అసలు నువ్వెప్పుడైనా నీ జీవితంలో అంత అద్భుతమైన పూలు చూచావా?"

దాని పిచ్చికి నేను తల బాదుకున్నాను. గొప్పలు చెప్పుకోవడంలో దాని నోరు మూతపడటంలేదు. "నా ఆరుగురు సంతానానికి యిరవైమంది పిల్లలు... మరికొన్ని రోజులు పోతే ఆ యిరవైమందికీ ఓవందమంది పుడతారు... ఆ వందమందికీ వేయి... వేయికి పదివేలు... పదివేలకు లక్ష.. లక్షకు కోటి... ఓయమ్మో... నా మూలకంగా ఈ భూమ్మీద ఎంతమంది జనం పుట్టబోతున్నారో... అంతకు మించిన గర్వకారణం ఇంకేమైనా వున్నదా నాకు... నేను ఎక్కడికీరాను... ఇక్కడే నా వాళ్ళనందరినీ చూచుకుంటూ ఇలాగే వుంటాను- ఎన్ని సంవత్సరాలయినా సరే!" అన్నది ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతూ మరో చేత్తో ఆ చూరును ఇంకాస్త గట్టిగా పట్టుకుంటూ...

నేను పకపకా నవ్వాను. "అది నీ గొప్పతనం కాదు. వాళ్ళంతా ప్రతి స్త్రీకి పెళ్ళి అని పిలవబడే ఓ మగసంపర్కంతో పుట్టుకొచ్చేవాళ్ళే... ఎందుకు అదేదో నీ ఘనకార్యంలా ఊగిపోతావ్... అంతమందిని కన్న తరువాతకూడా నువ్వు చస్తే నీశరీరానికి కొరివి పెట్టాలనే జ్ఞానం లేకుండా అత్యద్భుతమైన పూలు నీ శరీరంపై పడేసేటందుకు పంపారని గుండెలనిండా సంతోషాన్ని నింపుకోనక్కర్లేదు... చాలు... ఇక నడు... మనం ఈ జన్మలో ఏ చిన్న మంచినైనా చేసివుంటే దాని వలన లభించే స్వర్గాన్ని స్వల్పంగానైనా తిలకించి, ఆనందించి- ఆ ఆనందాన్ని స్మృతుల్లో నిలుపుకుంటూ- చేసిన పాపాలకు శిక్షననుభవించేటందుకై నరకంలో కాలుపెడదాం!" అంటూ నా మాటలకు ఏ మార్పులేని ఆ మొండి ఆత్మ ముఖంలోకి చికాగ్గా చూచి, ఆలస్యమైతే నేను వెళ్ళవలసిన స్వర్గద్వారాలు ఎక్కడ మూసుకు పోతయ్యోనన్నంత ఆత్రంగా ఓ పావురంలా నీలి ఆకాశంలోకి ఎగిరాను.

దాని మాటలు మననం చేసుకుంటూ పైపైకి వెళుతుంటే- నా గత జీవితపు స్మృతులు నన్ను ఆవరించసాగినయి ... తెల్లటి మబ్బుల్లా నన్ను చుట్టివేస్తున్నాయి...

నిజమే- స్త్రీ బ్రతుకే ఒక కావ్యం...

అందులో-

వివాహం అనే ఘట్టం ఆ స్త్రీ జీవితానికే ఓ పెద్ద మలుపు...

* * *

# ప్రథమాధ్యాయం

ఎండాకాలంలో గుంటూరులో మ్యాట్నీకి వెళ్ళటమంత బుద్ధితక్కువ మరొకటి లేదు. బయటకు వచ్చేటప్పటికి జుట్టంతా ముఖం మీదకు జారి చెమటతో అతుక్కుపోయి జిడ్డు కారుతుండగా తలనొప్పిని తెచ్చిపెట్టుకోవాలి.

స్పందన నామాట వింటేనా? ఇవ్వాళ వెళ్ళాల్సిందేనని మొండికెత్తింది. దాని గోల దానిది... సినిమా సరస్వతీ పిక్చర్‌ప్యాలెస్‌లో. మేం ఉండేది ఆనందతీర్థ అగ్రహారం- ఊరికి ఓ పెడగా.

అంత బారెడు జుట్టూ తడిసి ముద్దయి బరువెక్కుతోంది. తెల్లటి జేబురుమాల కాస్తా నల్లబడి కుళ్లుగుడ్డలా తయారయింది. బయటకు వస్తూనే స్పందన ముఖంలోకి కొరకొరా చూచాను. నా ముఖం ఎలా వున్నదో నాకు తెలియదుగాని దాని ముఖం మాత్రం పరమ అసహ్యంగా వున్నది.

"పరీక్ష పాసయిన ఆనందంలో ఈ వెధవ ఇబ్బందుల్ని పట్టించుకోగూడదు... ఏ రోజు సంతోషం ఆ రోజుదే!" అన్నది నా చేయిపట్టుకొని. "రేపొచ్చాం అనుకో- ఈ సంతోషమంతా పాతబడి ఈ చికాకు మరింత చికాగ్గా వుంటుంది!"

"రేపటి సంగతి కాదే... మొదటాటకి!"

"పది గంటలప్పుడు ఏ రిక్షాలోనో పడి- లేకపోతే పిప్పళ్ళ బస్తాలో కుక్కినట్లుగా ఏ సిటీ బస్సులోనో ఎక్కి వెళితే ఇంట్లో అష్టోత్తర నామావళి... దానికంటే ఇదే నయం!" అన్నది కిలకిలా నవ్వుతూ.

ఆరోజే బి.కాం పరీక్షా ఫలితాలు వచ్చినయి... మేం యిద్దరం పాసయినాం... అదీ సంబరం...

"మా బాబాయికి రేపే చెప్పేస్తాను. మనకు రెండు సీట్లు రిజర్వుచేసి ఉంచమని!"

"అలాగే!"

"నాలుగయిదేళ్ళు కష్టపడ్డామనుకో... మంచి ఉద్యోగం ఖాయం... లేదా ఎవరి దగ్గరైనా అసిస్టెంట్‌గానో, పార్టనర్‌గానో జేరిపోవచ్చు... అదీ కాదనుకుంటే మనమే స్వయంగా ప్రాక్టీస్ పెట్టుకోవచ్చు!"

స్పందనవాళ్ళ బాబాయి గుంటూరులో మంచి పేరున్న చార్టర్డ్ ఎకౌంటెంట్.

దాని సలహా నాకు నచ్చింది. సరదాగా ఇద్దరం కలిసి కాలేజీలో చదివినట్లే ఆయన దగ్గరా కలిసి ఆర్టికల్స్ చేస్తే సరిపోతుంది. ఆయన తనకూ బాగా తెలుసు. పెద్దవాడు మర్యాదస్తుడు. తనింట్లోకూడా ఆయన దగ్గరంటే అభ్యంతరం చెప్పరు.

నాకు ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదు. మనకిష్టమైన విషయంలో విజ్ఞానాన్ని వృద్ధిచేసుకోవడంలోని ఆనందం మరెక్కడ లభిస్తుంది!

"చదువంత బోరుగా వుండదే... మధ్యలో ఆడిట్‌కంటూ అక్కడికీ, ఇక్కడికీ తిరుగుతుంటాం... కొత్తకొత్త వాళ్ళతో పరిచయాలు అవుతుంటయి... ఇంటరెస్టింగ్‌గా వుంటుంది... అటు మన బుర్రల్నీ పదును పెట్టుకోవచ్చు!" అన్నది స్పందన.

"తప్పకుండా నేనూ జేరతాను... చెప్పు మీ బాబాయిగారికి!"

మా యిద్దరి ఇళ్ళూ ఒక వీధిలోనే. కాస్త దూరపు చుట్టరికం గూడా వుండి ఏడ్చినట్లే వున్నది!

ఎండకు తలుపులు మూసిన హాల్లో కూర్చొని వేడెక్కించుకుని బయటకు వచ్చిన శరీరాలకు కాస్త చల్లదనం చేకూరుద్దాం అన్నట్లుగా కూల్‌డ్రింక్ తాగి మళ్ళా రోడ్డెక్కాం.

"నేను మాత్రం ఈ చెమటతో సిటీబస్సు ఎక్కను!" అని ఖచ్చితంగా చెప్పేశాను.

"ఖర్మరా నాయనా! మనం బస్సెక్కామనుకో... ఎవరో కోతి వెధవ మన దగ్గరకు వచ్చేస్తాడా... దొంగ చూపులు మొదలుపెడతాడా... ఆపైన కాలో చేయో తగిలించాలని మహా తాపత్రయపడిపోతాడా... మనమూ ఆ వెధవను కాస్త ఎంకరేజ్ చేశామనుకో– మన టోపీలో పడ్డట్టే... ఇక మీదిమీదికి బాణంలా దూసుకు వచ్చేస్తాడు... మనకు తగిలేలా నిల్చుంటాడు... అప్పుడు మనం ఏడుపు ముఖంపెట్టి పక్కనున్న ఏ లావుపాటి అంకుల్నో, కాదంటే ఎవరైనా ఆండాళమ్మ ఆంటీనో కదిలించి– ఈ రౌడీవెధవ చూడండి ఏం చేస్తున్నాడో... వాడికి అక్కలూ చెల్లెళ్ళూ లేరా... అంతదాకా ఎందుకు మీకు మాత్రం కూతుళ్ళు లేరా... మీ అమ్మాయికే ఇలా అయితే మీరు చూస్తూ ఊరుకుంటారా– అంటూ జేబురుమాలతో రాని కన్నీళ్ళను తుడిచేసుకున్నామనుకో... చెమటతో అసలే ఏడుస్తుంటామేమో– ఈ దొంగేడుపు ఆ నిజం ఏడుపుతో కలిసి మహా నేచురల్ సీనుగా వచ్చేస్తుంది... ఇక చూస్కో... వాడిని కొట్టో కొట్టు... ఈలోగా మన స్టేజీ వచ్చేస్తుంది మనం దిగిపోతాం... ఎంతమంది వున్నా మనకు ఇబ్బందే తెలియదు... ఇక వాడు జీవితంలో అమ్మాయిల జోలికి వెళ్ళకుండా వుండటమే కాదు– పెళ్ళి చేసుకోవటానికి గూడా భయంతో వంద సంవత్సరాలు ఆలోచిస్తూ ముసలాడై పోతాడు!" అన్నది పకపకా నవ్వుతూ.

"రౌడీ మొహమా! నోర్మూసుకో!" కసురుకుంటూ ఖాళీ రిక్షాను పిలిచాను.

ఇంట్లో కాలు పెట్టేటప్పటికి ఇల్లంతా నిశ్శబ్దంగా కనబడింది.

నాన్న వాకిట్లో పడక కుర్చీలో కూర్చుని, చుట్ట ముట్టించి, పేపరు తిరగేస్తూ కాలక్షేపం చేస్తున్నాడు.

వంటింట్లో అమ్మ పనిమనిషి కడిగేసిన గిన్నెల్ని అలమరలో సర్దుతోంది.

నన్ను చూస్తూనే ఆప్యాయంగా నవ్వింది.

"కాఫీ త్రాగుతావా?"

"ముందు స్నానం చేస్తేనేగాని ఏ పనీ చేయను... వళ్ళు మంటలెత్తిపోతోంది!"

"అయినా మ్యాట్నీకి వెళ్ళమని మీకెవ్వరు చెప్పారే?"

"అదుగో ఆ మహారాణి నా మాట విని చస్తేనా?"

అరగంట తరువాత కాఫీ గ్లాసుతో బయటకు వచ్చి నాన్న పక్కగా కుర్చీ లాక్కొని కూర్చున్నాను. అప్పటికి నాన్న స్పోర్ట్స్ పేజీలోకి వచ్చాడు పేపర్లో. నేను అలా జేరానూ అంటే నాన్నకు తెలుసు నేనేదో చెప్పబోతున్నానని.

నా వంక తిరిగి చిరునవ్వునవ్వాడు ఇక మొదలుపెట్టు అన్నట్లుగా. నేను ముడేసుకున్న జుట్టును విడదీసి దువ్వుకోవడం మొదలు పెట్టాను. దూరంగా నా చెల్లెలు శ్యామల కూర్చొని ఏదో పత్రికలో బొమ్మలు చూస్తోంది.

"నేను సి.ఎ. చేద్దామనుకుంటున్నాను, నాన్నా!" అన్నాను చిన్నగా.

ఆయన పేపరు మడుస్తూ, కుర్చీలో పడుకునివున్న వాడల్లా లేచి కూర్చున్నాడు. "శారదా! మంచినీళ్ళు తెచ్చి పెట్టు!" అన్నాడు. అంటే అంతకు ముందే చుట్ట త్రాగడం పూర్తయిందన్నమాట.

అమ్మ గుండుచెంబుతో మంచినీళ్ళు తెచ్చి నాన్నకిచ్చింది. ఆయన లేచి సన్నజాజి పందిరి దగ్గరకు వెళ్ళి నోట్లో నీళ్ళు పోసుకొని పుక్కిలించి ఉమ్మేసి వచ్చి- మిగిలిన నీళ్ళను గడగడా త్రాగేసి మళ్ళీ కుర్చీలో కూర్చున్నాడు.

"అమ్మ నీకేం చెప్పలేదా?" అన్నాడు నన్ను చూచి అమ్మవంక ముఖం తిప్పుతూ.

చేతిలో ముందుకు వేసుకున్న జుట్టు... దాని మీదగా పెద్ద దువ్వెన- చేయి అలాగే ఆగిపోయింది.

"ఏ విషయం?"

"ఆవిడగారు ఇప్పుడేగదా కొంపకు జేరింది... ఎవరయితేనేం... మీరు చెప్పండి!"

"విజయవాడ నుంచి ఉత్తరం వచ్చింది!" అన్నాడు నాన్న నా ముఖంలోకి చూస్తూ.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/O+Stree+Atmakatha

* * *